క్లుప్తంగా

రేషన్‌కార్డులు తొలగించిన వారిని సస్పెండ్ చేయాలి



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

నేలకొండపల్లి: రేషన్ కార్డులను అక్రమంగా తొలగించిన వారిని సస్పెండ్ చేయాలని పలువురు తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. మండలంలోని భైరవునిపల్లికి చెందిన మల్లేబోయిన రాధిక, బాలిన పుష్ప కుటుంబాలు సోమవారం తహసీల్దార్ మాణిక్‌రావుకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. ఎలాంటి ఫిర్యాదులు అందకుండా, విచారణ లేకుండానే కార్డులను ఎందుకు తొలగించారో చెప్పడమే కాక బాధ్యులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కదిలేది లేదని చెప్పడంతో న్యాయం చేస్తానని తహసీల్దార్ హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల కబ్జాపై స్పందించాలి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖమ్మంమామిళ్లగూడెం: నగరంలోని పలుచోట్ల ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నందున అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం కేఎంసీ కమిషనర్‌కు నాయకులు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో స్థలం 70 ఏళ్లుగా ప్రభుత్వ ఆధీనంలో ఉండగా, వారసత్వం పేరుతో కొందరు చేజిక్కించేందుకు యత్నిస్తున్నందున అడ్డుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎంఏ జబ్బార్, ఎస్.నవీన్‌రెడ్డి, వజినేపల్లి శ్రీనివాసరావు, పత్తిపాక నాగసులోచన, బత్తిని ఉపేందర్, షేక్ నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి తరఫున ప్రచారం



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఖమ్మంఅర్బన్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన పులి సరోత్తమ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఖమ్మంఅర్బన్, టౌన్ అధ్యక్షుడు కుమిలి శ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా 6వ డివిజన్ ప్రశాంతినగర్‌లో పలువురు ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. సరోత్తమ్‌రెడ్డిని గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారని తెలిపారు. గతంలో గెలిచినవారు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నాయకులు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సంక్రాంతికి వస్తున్నాం
వినోద	తండేల్
సాయిరాం	జాబిలమ్మ నీకు అంత కోపమా
శ్రీనివాస	ఛావా
ఆదిత్య	డ్రాగన్
సినీ గెలాక్సీ	రామం రాఘవం

-ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	3
వంకాయ	24		20
బెండకాయ	44	పాలకూర	3
పచ్చిమిర్చి	24		20
కాకార	44	చుక్కకూర	3
బీర	48		20
దొండ	28	తోటకూర	3
పొట్లకాయ	34		20
చిక్కుడు	48	గోంగూర	4
గోరుచిక్కుడు	48		20
క్యాబేజీ	20	మెంతికూర	2
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	24	కొత్తిమీర	1
చామగడ్డ	48		40
క్యారెట్	28	పుదీన	1
బీట్‌రూట్	28		25
క్యాప్సికం	48	-ఖమ్మం వ్యవసాయం	

పదే పదే ప్రదక్షిణలు..

- ప్రతీ వారం కేఎంసీ గ్రీవెన్స్‌లో నగర వాసుల మొర
- మూడొంతుల ఫిర్యాదులు రెవెన్యూ విభాగానివే..
- దరఖాస్తు అందిన రోజే పరిష్కరించాలన్న కమిషనర్



ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి ఏర్పాట్లు చేసుకోవాలని హెల్ప్‌డెస్క్ సిబ్బందికి సూచిస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: నగర ప్రజలు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతీ సోమవారం ప్రజావాణి(గ్రీవెన్స్) నిర్వహిస్తున్నారు. కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య నేరుగా సమస్యలు తెలుసుకుని ఆ విభాగం అధికారులను పిలిచి సత్వరమే పరిష్కరించాలని ఆదేశిస్తున్నారు. కానీ, అధికారుల తీరుతో సమస్యలు పరిష్కారం కాక ఒకే సమస్యపై పదే పదే కేఎంసీ చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. కాగా, సోమవారం కేఎంసీలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు 45 ఫిర్యాదులు రాగా.. రెవెన్యూ విభాగానికి సంబంధించినవి అత్యధికంగా 31 ఫిర్యాదులు ఉన్నాయి. అలాగే, టౌన్ ప్లానింగ్ ఏడు, ఇంజనీరింగ్ ఐదు, శానిటేషన్, మెప్మాకు ఒక్కొక్కటి చొప్పున అందాయి.

మూడొంతులు ఆ విభాగానికే..

కేఎంసీలో కీలకమైన విభాగాల్లో రెవెన్యూ విభాగం మొదటి స్థానంలో ఉంటుంది. ప్రజలకు అందించే సేవల్లో పారిశుద్ధ్య విభాగం కీలకమైతే.. నగర పాలకానికి ఆదాయం తీసుకొచ్చేది రెవెన్యూ విభాగం. ఈ విభాగానికి సంబంధించిన సమస్యలపై ప్రజలు కేఎంసీ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కమిషనర్ ప్రత్యేకంగా రెవెన్యూ మేళాలు ఏర్పాటు చేయించినా సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్వరమే పరిష్కారమయ్యే సమస్యలను కూడా అధికారులు పక్కన పెడుతున్నారన్న విమర్శలున్నాయి.

ఏరోజు దరఖాస్తులు.. ఆరోజే పరిష్కరించాలి

కేఎంసీ గ్రీవెన్స్‌లో అందిన దరఖాస్తులపై అధికారులకు కమిషనర్ అభిషేక్ సూచనలు చేశారు. గ్రీవెన్స్‌కు అందే దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు తమ సిబ్బందిని ల్యాప్‌ట్యాప్‌లతో పక్కనే కూర్చోబెట్టుకొని వినతులు రాగానే పరిశీలించి పరిష్కరించదగినవి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఒకే సమస్యలపై పదేపదే ప్రజలు కేఎంసీకి రాకుండా చూడాలని ఆదేశించారు.



వీరబాబుకు ఉపాధి అవకాశాలను పరిశీలించాలని మెప్మా అధికారిని ఆదేశిస్తున్న కమిషనర్

ఫిర్యాదుల్లో కొన్ని..



- ఖమ్మం పాకబండ బజార్‌కు చెందిన బి.నర్సుబాయి 5-6-96/1లో నివాసం ఉంటోంది. ఆమె ఇంటి నంబర్‌పై రెండు అసెస్‌మెంట్ నంబర్లను జారీ చేసి రెండింటికీ పన్ను కట్టాలని నోటీస్ ఇస్తున్నారు. ఐదారేళ్లుగా ఆమె అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోకపోవడంతో సోమవారం కమిషనర్‌కు మరోసారి వినతిపత్రం అందజేశారు.
- గుట్టలబజార్‌కు చెందిన పి.బేబీసునీత 3-8-205లో నివాసం ఉంటున్నారు. నల్లా పన్ను 2022 వరకు చెల్లించినా మరో ఐడీతో పంపు పన్ను విధిస్తున్నారని 2022 ఆగస్టు 2న తొలిసారి ఫిర్యాదు అందజేశారు. అయినా సమస్య పరిష్కారం కాక మూడేళ్లలో పలుమార్లు కేఎంసీ కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు.
- సుడా పరిధి రఘునాథపాలెం పంచాయతీలో జి.సరితకు ఉన్న స్థలానికి ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకోగా 2020లో ఆన్‌లైన్ అయింది. కానీ, ఇప్పటి వరకు దరఖాస్తు స్థితిని తెలియజేయడం లేదని కమిషనర్‌కు విన్నవించారు. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నా తాత్సారం చేస్తున్నారని వాపోయారు.
- ఖమ్మంకు చెందిన దివ్యాంగుడు వర్దబోయిన వీరబాబు తనకు ఉపాధి చూపించాలని కమిషనర్ అభిషేక్ అగస్త్యకు వినతి పత్రం ఇచ్చారు. కేఎంసీ వద్ద జిరాక్స్ షాపు పెట్టుకునేందుకు అనుమతి ఇప్పించాలని కోరగా, పరిశీలించాలని మెప్మా అధికారులకు కమిషనర్ సూచించారు.

ఉద్యోగాలకు ఏడుగురి ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న గుండాల కృష్ణ

ఖమ్మంసహకారనగర్: సర్వీసెస్ సంస్థ కోజెంట్స్ సోమవారం నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో తమ విద్యార్థులు ఏడుగురు ఎంపికయ్యారని ఎస్‌బీఐటీ - ఆర్‌జేసీ విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్యతో పాటు ఆంజనేయులు, ఎ.సునంద తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేయాలి

నేలకొండపల్లి: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఎంపీడీఓ ఎం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో సమావేశమైన ఆయన మాట్లాడారు. పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడమే కాక వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. ఎంపీఓ శివ, వైద్యాధికారులు శ్రావణ్‌కుమార్, గీత, వివిధ శాఖల అధికారులు కె.రామారావు, పి.భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి శివాలయం ముస్తాబు



హరేరామ సంకీర్తన సప్తాహంలో భక్తులు

కామేపల్లి: మండల కేంద్రంలోని బాలత్రిపురసుందరి ఇష్ట కామేశ్వరిస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ లైట్లతో ముస్తాబు చేయగా, మంగళవారం నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు గొట్టుపర్తి శివాజీ తెలిపారు. కాగా, మంగళవారం గణపతిపూజ, చండీ హోమం, 26న మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకంతో పాటు త్రిపుర సుందరిసహిత ఇష్టకామేశ్వరి స్వామి కల్యాణం, 27న పూర్ణాహుతి ఉంటుందని వెల్లడించారు.

మందిరం వార్షికోత్సవం

మండల కేంద్రంలోని శ్రీ అవధూతేంద్ర సరస్వతి స్వామి స్మృతి మందిర వార్షికోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారి పాదపూజ, అర్చన చేశాక హరే రామనామ సంకీర్తన సప్తాహాన్ని మొదలుపెట్టారు. భక్తమండలి అధ్యక్షుడు గొట్టుపర్తి శివాజీతో పాటు కేశగాని వెంకటేశ్వర్లు, మహంకాళి రామనర్సయ్య, హన్మంతరావు, సైదులు, మనోజ్‌కుమార్, నాగేశ్, నాగభూషణ్‌రావు, సాయికుమార్, రఘుకుమార్, కేశగాని నాగయ్య, వనం సూర్యప్రకాశ్, మోసం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో బంగారు పతకాలు

ఖమ్మంఅర్బన్: ఖమ్మంలోని బాలాజీనగర్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థినులు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకాలు సాధించారని హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులను సోమవారం అభినందించిన ఆయన మాట్లాడారు. కొత్తగూడెంలో జరిగిన ఓపెన్ కరాటే పోటీల్లో ఎస్‌కే యాస్మిన్‌బేగం, కె.మధులత, ఎం.విష్ణువర్ధని, స్వాతి, ఎం.రేష్మ పతకాలు సాధించారని చెప్పారు. వీరితో పాటు కోచ్ బాబును హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.



పతకాలు సాధించిన విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం



వినతిపత్రం ఇస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

ఖమ్మంసహకారనగర్: జర్నలిస్టుల సమస్యలను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తానని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు ఆయనకు సోమవారం వినతిపత్రం అందజేసి ఇళ్ల స్థలాలు, కొత్త అక్రెడిటేషన్ల జారీ తదితర సమస్యలను వివరించారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్‌రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డితో పాటు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, బాలకృష్ణ, జక్కంపూడి కృష్ణ, నాగుల్‌మీరా, కృష్ణారావు, బంకా వెంకటేశ్, సుభాను, ఉపేందర్, ఎల్.వీరారెడ్డి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఐజేయూ సమావేశం

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఖమ్మం జిల్లా మహాసభలను మార్చి చివరివారంలో వైరాలో నిర్వహించాలని నిర్ణయించామని రాష్ట్ర కార్యదర్శి కె.రాంనారాయణ తెలిపారు. సోమవారం నగరంలో సంఘం స్టీరింగ్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. మాటేటి వేణుగోపాల్, ఏనుగు వెంకటేశ్వరరావు, సామినేని మురారి, నర్వనేని వెంకట్రావు, కనం సైదులు, శివానంద, మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేఎండీ కళాశాలలో సదస్సు

ఖమ్మంసహకారనగర్: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల (కేఎండీసీ)లో ఫ్యూచర్ స్కిల్స్ – ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ ప్రాసెస్ ఆటోమిషన్ అంశంపై సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్ మహీంద్ర సీనియర్ లీడ్ సతీశ్ పాల్గొని పలు అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కోటా అప్పిరెడ్డి, ప్రిన్సిపాల్ కేవీ రమణారావుతో పాటు మురళీకృష్ణ, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణాలకు భూమి పూజ

కామేపల్లి: మండలంలోని మర్రిగూడెంలో అభయ ఆంజనేయస్వామి, ముత్యాలమ్మతల్లి ఆలయాల నిర్మాణాలకు సోమవారం భూమి పూజ చేశారు. వేద పండితులు వేదమంత్రోచ్ఛరణల నడుమ గ్రామస్తుల నేతృత్వాన పూజ చేయగా, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి స్థలం వితరణ చేసిన రాయల ఎల్లయ్య, వెంకయ్య కుమారులను అభినందించారు. కార్యక్రమంలో కిలారు భద్రయ్య, దిరిశాల ధనమ్మ, చల్లగండ్ల శ్రీనివాసరావు, రాయల అయోధ్య, వెంకన్న, నాగేశ్వరరావు, వీరన్న, కృష్ణ, సతీశ్, దేవండ్ల నాగేశ్వరరావు, చల్లా రమేశ్ పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కనకయ్య, రాంరెడ్డి, గ్రామస్తులు

'ప్రియదర్శిని'లో వర్క్‌షాప్

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండాలో ఉన్న ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ విద్యార్థినులకు 'ఎంబెడెడ్ సిస్టం - ఐటీఓ'పై హైదరాబాద్‌కు చెందిన కెర్నల్ మాస్టర్స్ ఆధ్వర్యంలో సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్, రిసోర్స్ పర్సన్ బి.కిశోర్ అవగాహన కల్పించారు. కళాశాల చైర్మన్ కె.నవీన్‌బాబు, ప్రిన్సిపాల్ బి.గోపాల్, అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, డి.రమేశ్, ఇంజం నర్సింహారావు, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

గురుకుల కాలేజీలో ట్రెయినీ కలెక్టర్ తనిఖీ

రఘునాథపాలెం: మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను సోమవారం ట్రెయినీ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ సందర్శించారు. అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం, విద్య తదితర అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లను అందించారు. ఆర్‌సీఓ రాంబాబు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు ఆహ్వానం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని త్రీటౌన్ ట్రంక్ రోడ్‌లో ఉన్న స్వయంభూ శ్రీ భమరాంబ సమేత శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారం నిర్వహించే మహాశివరాత్రి, స్వామి వారి కల్యాణ మహోత్సవానికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆలయ నిర్వాహకులు అందించారు. చందూరు రామకోటేశ్వరరావు, దాములూరి వీరభద్రరావు, తోటకూర వెంకటేశ్వరరావు, భక్త మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలి

రఘునాథపాలెం: బోరు బావులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం మండల గిరిజన నాయకుడు బి.నాగేశ్వరరావు ఐటీడీఏ పీఓను కలిసి వినతిపత్రం అందించారు. బోరుబావులకు విద్యుత్ సౌకర్యం లేక నీటి వనరులు ఉన్నా ఇబ్బంది పడుతున్నామని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

కేసులు నమోదు

రఘునాథపాలెం: మండలంలోని బద్యాతండాలో తండ్రిపై దాడి చేసిన కొడుకు, కోడలిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు సీఐ ఉస్మాన్‌షరీఫ్ తెలిపారు. ఆస్తి తగాదా నేపథ్యాన బానోత్ మాన్‌సింగ్‌పై ఆయన కుమారుడు నగేశ్ దంపతులు దాడి చేయగా బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. అలాగే, వీవీ పాలెంలో ఆటోడ్రైవర్ బానోత్ రవిపై సమీపంలో ఉండే మహిళలు దాడి చేయగా తలకు బలమైన గాయమైంది. దీంతో రవి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

ఖమ్మంఅర్బన్: నగరంలోని దానవాయిగూడెం వద్ద పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరిని అదుపులోకి తీసుకోగా, ఇంకొకరు పరారయ్యారని ఖమ్మం అర్బన్ సీఐ భానుప్రకాష్ తెలిపారు. పట్టుబడిన వారి నుంచి రూ.10 వేల నగదు స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మంద కృష్ణకు సన్మానం

ఖమ్మంమామిళ్లగూడెం: ఇటీవల పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. అంజయ్య, గాజుల నరసింహారావు, రాము, శ్రీను, రవి, అంజయ్య, ఉపేందర్, శంకర్, మురళి, వెంకటేశ్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఖమ్మంసహకారనగర్: తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు సోమవారం హైదరాబాద్‌లో బహుమతులు అందజేసినట్లు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పెసర ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రెసిడెన్షియల్, మోడల్ స్కూళ్ల డైరెక్టర్ రమణకుమార్, ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ శ్రీహరి విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారని పేర్కొన్నారు. ఫోరం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డితో పాటు రామకృష్ణ, అనిల్‌కుమార్, నాగరాజు, రేపాల శ్రీనివాసరావు, కవిత తదితరులు పాల్గొన్నారని తెలిపారు.



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న అధికారులు, ఫోరం బాధ్యులు

హెల్త్ పాలసీ అమలుతో ప్రయోజనం



మాట్లాడుతున్న సున్నా నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణలో కేరళ మాదిరిగా హెల్త్ పాలసీ తీసుకొస్తే పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బోడేపూడి విజ్ఞాన కేంద్రం, సీపీఎం ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యాన నెలనెలా నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంపు వచ్చేనెల 1న జరగనుండగా సోమవారం వలంటీర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేరళలోని ప్రతీ గ్రామంలో ప్రభుత్వ హెల్త్ కేంద్రం ఉంటుందని, అక్కడ వైద్యులు అన్ని పరీక్షలు చేసి ఉచిత వైద్యం అందిస్తున్నట్లుగానే తెలంగాణాలోనూ వైద్యుల ఖాళీ పోస్టులను భర్తీ చేసి గ్రామీణ ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. అలాగే, ప్రైవేట్ ఆస్పత్రుల్లో వేస్తున్న అధిక బిల్లులపై దృష్టి సారించాలని కోరారు. సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, బీవీకే ట్రస్ట్ మేనేజర్ వై.శ్రీనివాసరావుతో పాటు పి.ఝాన్సీ, పారుపల్లి అరుణ, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బోడపట్ల సుదర్శన్, నర్రా రమేశ్, శివనారాయణ, కల్యాణం నాగేశ్వరరావు, పి.కృష్టారావు, జి.శ్రీదేవి, జె.వెంకన్నబాబు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలి

ఖమ్మంరూరల్: పదేళ్లుగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు రుణాల మంజూరు నిలిచిపోయినందున, తక్షణమే పునరుద్ధరించాలని కేవీపీఎస్ పాలేరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.నాగేశ్వరరావు, కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు. మండలంలోని నాయుడుపేటలో సోమవారం జరిగిన కేవీపీఎస్ సమావేశంలో వారు మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలోని దళిత వాడల్లో పక్కా ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, గత ప్రభుత్వం హయాంలో మొదలు పెట్టిన ఫంక్షన్‌హాళ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. అలాగే, అట్రాసిటీ కేసుల విచారణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. సమావేశంలో నాయకులు ఎ.వరకుమార్, ఉపేందర్, చాగంటి రాము, వెంకట్రావు, నవీన మల్లేశ్వరం, డి.మహేందర్, డి.నాగేశ్వరరావు, ఎస్.లక్ష్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొమ్ము శ్రీను

బియ్యం సరఫరా చేయాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖమ్మంసహకారనగర్: రేషన్ షాపులకు త్వరగా బియ్యాన్ని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోతు వెంకన్న, జానీమియా కోరారు. సోమవారం వారు అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నాలుగు నెలలుగా గోదాంల నుంచి బియ్యం ఆలస్యంగా వస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో దొండ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

'రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం'

కామేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారి సంక్షేమాన్ని విస్మరించిందని బీఆర్‌ఎస్ నాయకుడు అంతోటి అచ్చయ్య విమర్శించారు. మండలంలోని మర్రిగూడెంలో సోమవారం ఆయన మాట్లాడారు. రైతులకు రుణమాఫీ చేయకపోగా, రైతుభరోసా, బోనస్‌ను అందించలేదని పేర్కొన్నారు. అంతేకాక బ్యాంకు రుణాల వడ్డీ వసూలు చేయడం గర్హణీయమని తెలిపారు. మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, కాట్రాల రాంబాబు, మల్లెంపాటి శ్రీనివాసరావు, అజ్మీరా రాజునాయక్, ఆదూరి ప్రసాద్, చిప్పలపల్లి శ్రీనివాసరావు, గుంపెనపల్లి అనంతరాములు, బత్తుల పుల్లయ్య, నాగుల్‌మీరా పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు